

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు : 04


ఉత్సాహంగా కొనసాగుతున్న జె.సి ఫ్యామిలీ న్యూఇయర్ సంబరాలు

4>>



# రామాలయంలో మోక్ష ద్వారం

**- ముక్కోటి ఏకాదశి రోజు శ్రీ హరి దర్శనం**

**అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

ముక్కోటి దేవతలైన బ్రహ్మ, వరుణ, ఇంద్ర, రుద్ర గణాలు అసుర శక్తుల పై విజయాన్ని సాధించడానికి శ్రీమహా విష్ణువు అనుగ్రహాన్ని ఆకాంక్షించారు. వైకుంఠం ఉత్తర ద్వారం నుంచి దేవతా సమూహంలోనికి ప్రవేశించారు. ఈ పర్వదినం రోజు అంటే నేడు రెవిన్యూ కాలనీలోని శ్రీ రామాలయంలో వైకుంఠ ఏకాదశి ఘనంగా ఉదయము 5 గంటల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్తర ద్వారా ప్రవేశించి జరుపుకొన్నారు. ఉత్తర ద్వారా ప్రవేశము తదుపరి ఊస్తావ విగ్రహాలతో దేవాలయం లో ప్రదక్షణలు ఆచరించి శ్రీ రామాలయములో పెద్ద ఎత్తున అలంకరణతో కనులకు మోహన ముగ్ధంగా అలంకారింపబడిన శ్రీహరి దర్శనం చేసుకొన్నారు మరియు ఆ అలంకరణ శ్రీ హరిభక్తుల ప్రశంసలు అందుకోంది. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి హారతులు ఇవ్వడం జరిగింది. రోజంతా భక్తులు ఉత్తర ద్వారాము ప్రవేశం చేసి పునీతులు అయ్యారు. విశ్వ హిందూ పరిషత్ మహిళా విభాగము చే విష్ణు పారాయణంగావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు శ్రీ జి పి రామయ్య శెట్టి, కార్యదశి ఎం.రాజాశేఖర రెడ్డి, కోశాధికారి సి క్రిష్ణమూర్తి, సభ్యులు సోమసుందరము, ఏ.క్రిష్ణ మొదలగు వారు పాల్గొన్నారు. ఆలయ అర్చక బృందం శ్రీ కై పా భరత్ శర్మ, శ్రీక్రిష్ణశర్మ, ప్రసాద్ స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

- కళ్యాణదుర్గం షాదీ ఖానా అభివృద్ధి చేసాం
- ప్రతి ఏట ముస్లింలను గౌరవిస్తూ ఇఫ్తార్ విందు పేదలకు వస్త్ర దానం
- షామీర్ కు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా పదవి
- న- ఎమ్మెల్యే సురేంద్రబాబును గజమాలతో సత్కరించిన ముస్లిం మైనార్టీలు మత పెద్దలు



మైనార్టీలు ఎమ్మెల్యే సురేంద్రబాబును గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో షామీర్ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలలోనే పేదరికం చూసానని, వారిని అభివృద్ధి చేసేందుకు తాను ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు.




# గోవింద నామస్మరణతో మార్మోగిన అనంత

**అనంతపురం డిసెంబర్ 30, ప్రభాతవార్త బ్యూరో,**

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గోవింద నామస్మరణలతో అనంతపురం నగరంలోని వివిధ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి . వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఇతర ఆలయాల్లో కూడా వైకుంఠ ద్వారం చేరడంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులు క్యూ కట్టి భక్తి శ్రద్ధలతో దర్శనాలు చేసుకున్నారు. పాతూరు లోని అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం భక్తులు అర్ధరాత్రి నుండి బారులు తీరి చెన్నకేశవుని దర్శించుకుని పునీతులయ్యారు. దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆర్ఎఫ్ రోడ్డు లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్త ద్వారాలను ఏర్పాటు చేసి వైకుంఠ ద్వారానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాటులకు తులసీదళాలతో వివిధ పుష్పమాలలతో నాయన మనోహరంగా అలంకరించారు. అనంతరం భక్తులు ద్వారము ద్వారా ప్రవేశించి సర్వాంగ సుందరంగా అలంకరించుకుని శ్రీ వేంకటేశ్వరుని భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం వాహనము పై ఆశీనులై పుర ప్రజలకు సాక్షాత్కరించారు. హౌసింగ్ బోర్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో, గీతా మందిరంలో, వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేసి భక్తులు స్వామివారిని దర్శించుకునేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. రామచంద్ర నగర్ లోని కోదండ రామాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో కిటికీలాడింది. మహిళా భక్తులు విష్ణు సహస్రనామ కీర్తనలు భక్తిశ్రద్ధలతో చదవడం కనిపించింది. ఒకటవ రోడ్డు





లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో భక్తులు బారులు తీరి వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శరన్న నగర్ లోని శివ బాలయోగి ఆశ్రమంలో, కలెక్టరేట్ వద్ద ఉన్న గోశాలలో వైకుంఠ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ప్రతి ఆలయంలోనూ మూడు నామాల స్వామిని దర్శించుకొని గోవింద నామ స్మరణ చేస్తూ తన్మయత్వం నొందారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని అనంతపురం నగరమే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ మండలాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.





మైనార్టీల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే, పాల్గొన్న మైనార్టీలు

కళ్యాణదుర్గం పట్టణంలో షాదీ ఖానా అద్వాన స్థితిలో ఉంటే నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని తెలిపారు. ముస్లింలు క్రమశిక్షణ కలిగి ఉంటారని రాజకీయాలలో కూడా టిడిపికి వెన్నుదన్నుగా నిలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గ ముస్లిం మైనార్టీలు ఎంతో తోడ్పాటును అందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న షామీర్ కు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా పదవి రావడం గర్వకారణం అన్నారు. పనిచేసిన వారికి పార్టీ గుర్తింపునిస్తుందనడానికి ఒక నిదర్శనంగా తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న తనకు ప్రజలందరూ తోడుగా నిలవాలని, అభివృద్ధికి మద్దతు తెలిపేలా అన్ని వర్గాల తోడ్పాటును అందించేందుకు కృషి జరగాలని ఆకాంక్షించారు. ఇతర పార్టీలలో ఉన్న నాయకులు కూడా కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం మద్దతు తెలపడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధి కోసం వచ్చేవారికి తాను ఎప్పుడు స్వాగతం పలుకుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంటరీ కార్యదర్శి షాపూర్ మాట్లాడుతూ తాను 1989 నుండి పార్టీ కోసం పని చేశానని ఏనాడు పదవి కోసం కోరలేదని అయితే తన సేవలను గుర్తించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు తనకు అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞత తెలిపారు. అనంతరం ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే సురేంద్రబాబును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్ద జియావుద్దీన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్, అధికార అధ్యక్షులు రెహమాన్, ముస్లిం జమాత్ పాల్గొన్నారు.

**ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లకు రూ.10 లక్షలు వరకు రుణం** 4 >

# పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

**అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 30 ప్రభాతవార్త**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 65వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 2 యూనిట్లకుగాను విద్యుత్ రాయితీలకు 29 వేల 777 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 2 యూనిట్లకుగాను 2 లక్షల 37 వేల 142 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 5 యూనిట్లకుగాను 2 కోట్ల 49 లక్షల 78 వేల 151 రూపాయలు, అమ్మకపు పన్ను రాయితీ కింద 1 యూనిట్లకుగాను 28 లక్షల 85 వేల 711 రూపాయలు, స్టాంప్ డ్యూటి రాయితీ కింద 1 యూనిట్లకుగాను 1 లక్షల 02 వేల 235 రూపాయలు, సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, డిటిసి వీరాజు, మైన్స్ డిడి ఆదినారాయణ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ హమీద్ అన్సారి, ఫ్యాఫ్సి య ప్రతినిధి నాగరాజు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, డిక్కీ ప్రతినిధి నరసింహులు, హ్యాండ్లూమ్ ఎడి వరప్రసాద్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# భక్తుల ప్రశాంత దర్శనాలు, భద్రత కోసం జిల్లా ఎస్పీ ప్రత్యేక కృషి



భద్రత ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

**అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 30 ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రధాన వైష్ణవ దేవాలయాల్లో భక్తులకు ప్రశాంత దర్శనాలు కోసం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ప్రత్యేక కృషి చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న పాతవూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం మరియు రైల్వే ఫీడర్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి దేవాలయాలు వద్ద స్వయంగా వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు. భక్తుల రాకపోకలను సమన్వయం చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనాలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్ల ద్వారా, భక్తులు ఆనందంగా, సౌకర్యవంతంగా, ప్రశాంతంగా పూజలు, తీర్థప్రసాదాలు స్వీకరించగలిగారు. జిల్లా ఎస్పీ తో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, సి.ఐ. ధరణీకిశోర్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్ తదితర అధికారులు కూడా పాల్గొన్నారు.

# అంగరంగ వైభంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- శ్రీవారి దర్శనానికి తెల్లవారు జామునుంచే బారులు తీరిన భక్తులు
- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు







భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు, స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట దంపతులు, శ్రీవారి సన్నిధిలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**కదిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు శ్రీవారి దర్శనానికి తెల్లవారు జాము నుంచే భక్తులు బారులు తీరారు. శ్రీవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 3:30 గంటలకు ఉత్తర గోపురం ద్వారా భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారిని దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రం నుంచి భారీగా భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో జిజల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. భక్తులకుఉ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. హిందీ దార్మికతను చాటి చెప్పే విధంగా దేవస్థానం ప్రాధాన్యతను దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. భక్తుల మనస్సులో ఎలాంటి కొరత లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలకు వైకుంఠ ఏకాదశి, నూతన సంవతస్ర శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అధికారులు ఆలయంలో చేపట్టిన ఏర్పాట్లపై స్వామివారి భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశ్వారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా డిఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, ఆలయ ఈఓ వెండి దండు శ్రీనివాసరెడ్డి, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.



ఉత్తర ద్వారం దర్శనానికి పోటెత్తిన భక్తులు





డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై పార్వతీపురం కమిషనర్‌గా వెళ్తున్న డాక్టర్ డి. పావనిని ఘనంగా సత్కరిస్తున్న కమిషనర్ బాలస్వామి, ఇతర అధికారులు

డిప్యూటీ కమిషనర్ గా ఎం. అంజయ్య బాధితులు స్వీకరించిన అనంతరం మర్యాద పూర్వకంగా కమిషనర్ బాలస్వామిని కలిశాడు.



డిప్యూటీ కమిషనర్ ఎం.అంజయ్యను రెవెన్యూ విభాగపు అధికారులు కలిసి అభినందనలు తెలుపుతున్న దృశ్యం



## ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

**రూ. 22.80 లక్షల విలువ చేసే 32 మోటర్ సైకిళ్లు స్వాధీనం**

**మీడియాకు వివరాలు వెల్లడించిన కళ్యాణదుర్గం డీఎస్పీ పి.రవిబాబు**




దొంగలను అరెస్టు చేసిన దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం సత్యసాయి జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రం పావగడ ప్రాంతాలతో పాటు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 32 వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు వాటి విలువ 22 లక్షలు గా ఉన్నట్లు డి.ఎస్.పి రవిబాబు తెలిపారు మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ అరెస్టయిన నిందితుల వివరాలు బోయ పాతన్న, వయస్సు 38 సం., బోదపల్లి గ్రామం, ఎనుములదొడ్డి పంచాయతీ, కుందుర్పి మండలం బోయ చిన్న బాబు, వయసు 29 సం.లు, పాపంపేట, అనంతపురము మండలం.ఈ ఇద్దరు కలిసి మోటారు సైకిళ్ల దొంగతనాలు చేస్తున్నారు. డూప్లికేట్ తాళాలు సహాయంతో పార్కింగ్ చేసిన వాహనాలను ఎత్తుకెళ్లడంలో వీరు సిద్ధ హస్తులన్నారు.2017 సంవత్సరం నుండీ ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేస్తున్నారు. పాతన్న పై పాతవి 20, ప్రస్తుతం 7 కలిపి మొత్తం 27 కేసులు.. చినబాబుపై పాతవి 4, ప్రస్తుతం 7 కలిపి మొత్తం 11 కేసులు ఉన్నాయని జైలు జీవితం గడిపిన తర్వాత కూడా పాత పంథానే పాతన్న కొనసాగించాడు. వీరిద్దరు కలిసి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు కర్నాటకలోని పావగడలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. కళ్యాణదుర్గంలోని కుందుర్పి రోడ్, శ్రీ బ్రహ్మయ్యస్వామి గుడి దగ్గర ఈ ఇద్దర్ని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సి.ఐ లు హరినాథ్ , నీలకంఠేశ్వర్. గణేష్ మరియు వీరి సిబ్బంది నిందితులు దొంగలించిన మోటర్ సైకిళ్లను స్థానిక కంబదూరు రోడ్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం ముందు ఉన్న పాత భవనం వద్ద వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ప్రస్తుతం ఛేదించిన కేసు ధ్రు.వ్ని.: 227/2025 గీ/ 303(2) గా నమోదయిందని ఆయన వివరించారు

## దేవాలయాలకు ఆనుకొని విద్యుత్ లైన్ వేయకండి ప్రమాదాల జరిగే అవకాశాలు ఉన్నాయి

**కనేకల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త**



కరెంట్ ఏఈకి తమ గోడు వెల్లుబుచ్చుకుంటున్న ఆలయ సభ్యులు

హనకనహల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ లైన్లను ఆధునికరిస్తూ లాగుతున్న వైర్లను స్తంభాలను శ్రీ బచ్చన కల్లెశ్వర స్వామి మరియు బెగ్గర్ లింగేశ్వర స్వామి దేవాలయమునకు ఆటంకము కలగజేయుటకు కొందరు దురుద్దేశపూర్వకంగా దేవాలయానికి ఆనుకొని పోల్స్ నాటుటకు లైన్ లాగించడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో దేవాలయం కమిటీ వారు వారితో గొడవ పడకుండా కనేకల్ ఏఈ శంకర్ నాయక్‌కు ఆలయకమిటీ వారు ప్రజలు,ఆలయకమిటీసభ్యులు ప్రజలుఅభ్యంతరాన్ని అర్జీరూపంలో సమర్పించారు. దీనికి సంబంధించిన ఏఈ అనుకూలంగా స్పందించి దేవాలయానికి ఆటంకం కలగకుండా పోల్చునాటిస్తామని తెలిపినట్లు ఆలయ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాలయం కమిటీ వారు పాల్గొని ఏఈ గారికి అర్జీఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయం భక్తాదులైన షావుకారి కొట్లోలింగప్పదేవర ఇంటి మల్లప్ప కోరి యోగేశ్వర్ రెడ్డి కోరి నాగేంద్ర పాటిల్ గాది లింగప్ప కోరి రి నాగేంద్ర కాలన గౌడ్ బసవరాజు ముద్దే స్వామి గొట్టం నాగరాజు కోరి లక్ష్మణస్వామి రాకెట్ల రాజా, వట్టెలప్పగారి నాగరాజు పూజారి నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## బ్రహ్మసముద్రం ఎర్రగొండపురంలో రీసర్వేపై గ్రామసభ

**బ్రహ్మ సముద్రం డిసెంబర్ 30 ప్రభాతవార్త**



రీ సర్వేపై గ్రామసభ దృశ్యం

మండల కేంద్రంలో ఎర్రగొండపురంలో గ్రామాల యందు తహసీల్దార్ సుమతి అధ్యక్షతన రీ సర్వే గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి ప్రభావతమ్మ మాట్లాడుతూ రైతులకు తెలియ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమం చేపట్టిఉందని ప్రజలు ఈకార్యక్రమంను రైతులు సక్రమముగా సద్వినియోగం చేసుకొని మీయొక్క భూముల హద్దులు చూయించుకోవాలని తెలియచేశారు చాలాకాలంగా పెండింగ్లోఉన్న భూములు రైతుల మధ్య సమన్వయంతో రైతులను ఒప్పించి రి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి అర్ఐనాగిరెడ్డి. రీసర్వే డిప్యూటీతహసీల్దార్ కుళ్ళాయప్ప విఆర్ఓ వేణుస్వామి సర్వేయర్ సుకర్ణ రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మున్సిపల్‌చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కోట ప్రాంతంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, తొండపాడులోని శ్రీబొలికొండ రంగనాథస్వామి దేవస్థానం, కొత్తపేటలో ఉన్న నవఅహోబిలం శ్రీనరసింహస్వామి, కరిడికొండలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి, గుత్తి ఆర్ఎస్‌లో ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. భక్తాదులకు ఉత్తర ద్వారం నుండి దర్శనం కల్పించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు బందోబస్తు నిర్వహించారు.

## నేడు ఉపాధి హామీ పథకం పై ప్రజా వేదిక

**డి.హిరెహాళ్ డిసెంబరు 30 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన ఉపాధి పనులు తనిఖీలపై బుధవారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దాస్ నాయక్ తెలిపారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా వేదిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నవంబరు 26 నుండి మండలంలోని 16 పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనుల తనిఖీలను చేశారని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అంశాలను, పనుల నివేదికలు, ఆడిట్ విషయాలను ప్రజా వేదికలో చర్చించనున్నట్లు ఎంపీడీవో వివరించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



దివ్య అలంకరణలో పేట వెంకటరమణుడు , చైర్మన్ రమేష్ ఉత్తర ద్వార దర్శనం

**హిందూపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి గా పిలువబడే ముక్కోటి ఏకాదశి వేడుకలు హిందూపురంలో వివిధ ఆలయాల్లో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలో ప్రసిద్ధి చెందిన పేట శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభించారు. పాలక మండలి చైర్మన్ భగవతి నవీన్ నేతృత్వంలో భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీరంగంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ



పూజల్లో పాల్గొన్న నాయకులు, వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ

రంగనాయకుడు కొలువుదీరినట్టుగా చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు భారీగా తరలిరవడంతో చిన్న మార్కెట్ వరకు బారులు తీరారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ దంపతులు ఉత్తర ద్వారా దర్శనం చేశారు. లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, టిడిపి సీనియర్ నాయకులు మంగేష్, చంద్రమోహన్ యాదవ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, నిమ్మకాయల రాము మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ బాలాజీ నగర్ లో వెలసిన భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున అలంకరణ చేశారు. ఇక్కడ కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, ప్రసాద్, నామా రవి, భాస్కర్ రెడ్డి, ప్రకాష్, అర్చకులు సతీష్, అరుణ్ కుమార్ తదితరుల నేతృతంలో భారీ ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా లక్ష్మీపురం, విద్యానగర్, మున్సిపల్ కార్యాలయం ప్రాంతలలో ఉన్న శ్రీవారి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**గోవింద నామ స్మరణతో మారుమరోగిన ఆలయం**

**రాయదుర్గం డిసెంబర్ 30 ప్రభాతవార్త**



రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు గావించారు. అనంతరం వైకుంఠ ఏకాదశి సందర్భం గా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. కలియుగ దైవంగా, కొంగుబంగారంలా కొలువైన శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో హాజరుకావడంతో, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల వెంకటేశులు కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**వేణురెడ్డి కి సూచించి న మిథున్ రెడ్డి**

**హిందూపురం టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మంగళవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని పట్టణంలోని పేట శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి బయలుదేరి వెళ్లారు. పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లను కలిశారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మిథున్ రెడ్డి ఆదేశించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి, బాలాజీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మిథున్ రెడ్డిని కలిసిన వేణురెడ్డి తదితరులు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. ఎస్.ఐ

**డి.హిరెహాళ్ డిసెంబరు 30 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎస్.ఐ.గురు ప్రసాద్ రెడ్డి

నూతన సంవత్సర వేడుకల సందర్భంగ నిబంధనలు అతిక్రమిస్తే చట్టాపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ.గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతు ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల వేళ ప్రజలు పోలీసులకు సహకరించా లని ఎస్.ఐ. ఈసందర్భంగ మండల ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ముఖ్యంగా యువకులు నూతన సంవత్సరం వేడుకల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు వాహనాల సీజ్ చేసి కేసులు నమోదుచేసి జైలుకు పంపడం జరుగుతుందని పోలీస్ హెచ్చరికలను అతిక్రమిస్తే అలాంటి వారికి జైలు శిక్ష తప్పదని ఎస్పై చెప్పారు.

## విరూపన్న విగ్రహానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తాం

**-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్**

**లేపాక్షి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



విరూపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న కరణం రామానందన్

శిలలపై అద్భుత శిల్పాలను చెక్కి రాతికే ప్రాణం పోసిన విరూపన్న విగ్రహానికి ప్రాధాన్యత కల్పిస్తామని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన విరూపన్న విగ్రహం వద్ద అపరిశుభ్రత ఉండడంతో వాటిని పంచాయతీ కార్మికుల చేత శుభ్రం చేయించి విరూపన్న విగ్రహాన్ని శుభ్రపరిచారు. అనంతరం పూలమాల వేసి ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో విరూపన్న విగ్రహం ఆవరణంలో మంచి పూల మొక్కలు పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇకనుండి ప్రత్యేక రోజుల్లో ఆలయంలో అలంకరణలతో పాటు విరూపన్న విగ్రహాన్ని కూడా అలంకరించడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**కనేకల్ డిసెంబర్ 30 ప్రభాత వార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కనేకల్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పట్టణంలో వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించగా, మూలవిరాట్‌కు చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శన భాగ్యాన్ని కల్పించారు.అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కూడా ఉదయం నుంచే కైంకర్యాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉత్తర దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం స్వామివారిని గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లగా, మహిళలు కోలాటాలు నిర్వహించగా, భక్తులు భజన పాటలతో స్వామివారిని స్తుతించారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

## కన్నుల పండుగలాఊరువాడ ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఉత్తర ద్వార దర్శన కోసం క్యూ కట్టిన భక్తులు**

**గోరంట్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి, తులసి మాలల అలంకరణలో వెంకటేశ్వర స్వామి

హిందువులు అతి పవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని పలు ఆలయాల్లో మంగళవారం గోవింద నామ స్మరణతో మార్మోగిపోయాయి. ఆ ఆలయాల్లో ఉత్తర ద్వారం లో దర్శన కోసం తెల్లవారుజాము నుంచి భక్తులు క్యూ కట్టి ఆ దేవదేవున్ని దర్శించుకుని భక్తి పారవస్యం పునీతులై తీర్థ ప్రసాదలు స్వీకరించి తమ భక్తి భావాన్ని భగవంతునిపై ఉన్న నమ్మకాన్ని చాటుకునే విధంగా పూజల్లో పాల్గొన్నారు. గుంతపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో.. మండలంలోని గుంతపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో జనం పెద్ద ఎత్తున హాజరై ఆ దేవదేవుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు సర్పంచ్ నర్సిరెడ్డి, అశోక్, ఎంపిటీసీ ఓబుల్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి, మహేష్, శంకర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఆలయాన్ని సుందరంగా ఆలంకరించడంతో ఒకసారిగా గ్రామం మొత్తం పండుకో వాతావరణాన్ని సంతరించుకుంది. మునుపెన్నడూ లేని విధంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామము నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మాధవరాయని గుడిలో... గోరంట్ల పట్టణ నడిబొడ్డున గల కృష్ణదేవరాయల కాలం నాటి మధురై ఆలయం లో ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గోవింద నామవారముతో మారు మోగి గోవింద సంకీర్తనలతో భక్తులు పులకించి పోయారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో.. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆలయంలోని కన్యకా పరమేశ్వరి, శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్లను ప్రత్యేక పూలతో సుందరంగ ఆలంకరించారు. ఇందులో భాగంగా పట్టణ ప్రజలు ఉత్తర ద్వార దర్శనాలు ఆ దేవదేవున్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



మాధవ రాయల టెంపుల్ లో ప్రత్యేక పూజలు.

## ఇస్కాన్ టెంపుల్ లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్..



**పెనుకొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ నందు మాజీమంత్రి వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

## జడ్పీటీసీ భూతరాజు అనంతరాజు జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

**గుడిబండ డిసెంబర్ 30 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద రేపు గురువారం జరిగే రొళ్ళ జెడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని గుడిబండ జెడ్పీటీసీభూతరాజు, మాజీసింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ రంగస్వామి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం కుంచిటి వక్కలిగ సంఘం అధ్యక్షుడు, జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామని ఈ వేడుకలకు మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శాశ్వితంగా ఊరు వదిలి వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించండి

**-రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో కోరిన టీడీపీ**

**-బీఎల్ఏల జాబితాలను పార్టీలు అందించాలన్న ఈఆర్వో**



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఈఆర్వో, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్

**ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు శాశ్వితంగా ఊరు వదిలి వెళ్లిపోయారని వారి పేర్లను ఓటర్ల జాబితాల నుండి తొలగించాలని తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎన్.విజయభాస్కర్ కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అధ్యక్షతన నియోజకవర్గ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈఆర్వో డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ రాబోయే ఎస్ఆర్ఐ 2026 గురించి వివరించి 2002 ఓటర్లను ఇప్పటి ఓటర్లకు (2025) మ్యాపింగ్ బీఎల్‌వోలచే చేయిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ తమ పార్టీలకు సంబంధించి బీఎల్ఏల జాబితాలను అందించాలని ఆయన కోరారు. 27-11-25 నుండి 29-12-25 వరకు 206 ఫారమ్-6 దరఖాస్తులు రాగా 175ను ఆమోదించి 31ను తిరస్కరించడం జరిగిందన్నారు. 33 ఫారమ్-7 దరఖాస్తులు రాగా అన్నింటినీ ఆమోదించామన్నారు. 199 ఫారమ్-8 దరఖాస్తులు రాగా 180ను ఆమోదించి 19ను తిరస్కరించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో ఉరవకొండ, బెలుగుప్ప, వజ్రకరూరు తహశీల్దార్లు మహబూబ్‌బాషా, అనీల్‌కుమార్, నరేష్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, విడపనకల్లు ఆర్ఐ పోతప్ప, సీనియర్ సహాయకులు అశ్వర్థనారాయణ, టీడీపీ ప్రతినిధులు పి.రాజేష్, బి.గోవిందు, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు ఈడిగ ప్రసాద్, యం.బసవరాజు, కాంగ్రెస్ ప్రతినిధి టి.సుధాకర్, సోనియా శీనా, సీపీఐ ప్రతినిధులు ఎం.బి.చెన్నరాయుడు, గెన్నే మోహన్, బి.నాగేంద్ర, సీపీఎం ప్రతినిధి ఎ.రంగారెడ్డి, జనసేన ప్రతినిధి చంద్రశేఖర్ హాజరుకాగా బీజేపీ, బీఎస్పీ ప్రతినిధులు గైర్హాజరయ్యారు.

## నేడు పింఛన్లు పంపిణీ లో పాల్గొంటున్న కాలవ

**గుమ్మఘట్ట డిసెంబర్ 30 ప్రభాత వార్త**

గుమ్మఘట్ట మండల పరిధిలోని మరెంపల్లి గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు యువనేత కాలవ భరత్ పాల్గొంటున్నారు కావున మండల నాయకులు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్లు, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు

## ప్రశాంతి నిలయంలో ప్రారంభమైన నూతన సంవత్సర వేడుకలు

**పుట్టపర్తి రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



సంగీత విభావరి నిర్వహిస్తున్న సాయి విద్యార్థులు

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో భాగంగా సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ పూర్వ విద్యార్థు ..సంగీత వందనం..అను అద్భుతమైన సంగీత విభాగాలని ప్రదర్శించారు. సత్యసాయిని కీర్తిస్తూ ఆలపించిన గీతాలతో పుట్టపర్తి ప్రశాంతి ని లయం పులకించిపోయింది. రంగ బారో పాండురంగ బారో సాయి రంగ బారో అంటూ ఆలపించిన గీతాలు శ్రోతలకు శ్రవణానందం కలిగించాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ ఏరువా విద్యార్థులతో పాటు, సాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్

**32 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన కళ్యాణదుర్గం పోలీసులు**




ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్టును మీడియాకు చూపుతున్న పోలీసులు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న చోరీ ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తులను మంగళవారం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో అరెస్ట్ చేసి, రూ.22.80 లక్షల విలువచేసే 32 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పి రవిబాబు మీడియాకు తెలిపారు. మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ నకిలీ తళాలు సహాయంతో పార్కింగ్ చేసిన వాహనాలను ఎత్తుకెళ్లడంలో ముద్దాయిలు ఆరి తేరినట్లు పోలీసులు వెల్లడించారు. 2017 నుండి ముద్దాయిలిద్దరూ ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. జైలు జీవితాన్ని అనుభవించిన కూడా దొంగతనాలను మానలేదన్నారు. దొంగలించిన ద్విచక్ర వాహనాలను స్థానిక కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం ముందు పాత భవనంలో దాచిపెట్టినట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రంలో పదుల సంఖ్యలో కేసులు ఉన్నట్లు చెప్పారు. మంగళవారం రోజున కళ్యాణదుర్గం కుందుర్పి రోడ్డు బ్రహ్మయ్య గుడివద్ద అనుమాన రీతిలో సంచరిస్తుండగా అరెస్ట్ చేశామన్నారు. సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వర్లను డీఎస్పీ అభినందించారు.

## విధి నిర్వహణలో ప్రతిభకు అవార్డు...

**సర్టిఫికెట్ అందజేసిన ఎడిఆర్ఎం సుధాకర్**

**గుంతకల్ రైల్వే, డిసెంబర్ 30 ప్రభాత వార్త**



ప్రతిభ సర్టిఫికెట్ అందజేస్తున్న ఏడిఆర్ యం సుధాకర్

గుంతకల్ డివిజన్లోని గుంతకల్ డివిజన్‌లో వివిధ రంగాలలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ మరియు అంకితభావాన్ని ప్రదర్శించిన రైల్వే ఉద్యోగులను అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ సుధాకర్ అభినందించారు వారి విశిష్ట సేవలను గుర్తించి ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. అవార్డు గ్రహీతలను ప్రశంసిస్తూ వారు భద్రత, సమయపాలన మరియు ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల పట్ల వారి నిబద్ధతను కొనియాడారు. రైల్వే లో ప్రయాణించే ప్రజల ప్రయోజనాల కోసం మంచి పనిని సిబ్బంది అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఓఎం పూర్ణ చంద్రరావు, సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

04ATP30_04ATP30.qxd 30-12-2025 PM 11:37 Page 1



# గోవింద నామస్మరణతో మారుమ్రోగిన శ్రీచింతలరాయుని ఆలయం

## - వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం భక్తుల గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. వైకుంఠ ఏకాదశి కమిటీ నిర్వాహ కులు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి అయ్యంగార్ స్వామివారికి వేకుజామున ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ పుష్పాలతో అలంకరించి భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు తాడిపత్రి పట్ట ణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారు ఆలయం వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి కమిటీ సభ్యులు భక్తుల రద్దీని నియంత్రించడానికి బారికేడ్లను ఏర్పాటు చేసి విఐపి పాసులు, వంద రూపాయల టికెట్, 30 రూపాయల టికెట్, ఉచిత దర్శనం క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని రెడ్డివా రిపాలెంలో వెలసిన శ్రీకోదండరామ రంగనాథ స్వామి దేవాలయం లోని శ్రీరామానుజాచార్యులు విగ్రహాన్ని పల్లకిలో వుంచి ఊరేగింపుగా శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం వద్దకు తీసుకొచ్చి ఎదురెదురుగా దర్శనం చేసుకుంటారు. శ్రీచింతల వేంకటరమణస్వామి వారిని గరుడవాహనంపై అలంకరించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూ మా నాగరాగిణితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, వైకుంఠ ఏకాదశి కమిటీ సభ్యులు జలదుర్గం దామోదర్‌దాస్, పరిశె చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లుతో పాటు ఈఓ రామాంజనేయులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారిని దర్శించుకు నేందుకు ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారి ని దర్శించుకుంటే పునర్జన్మ లభించదని పురాణాలలో ప్రకటించిన నేపథ్యంలో వైష్ణవ ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివ చ్చారు. తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణ సిఐ ఆరోహణరావు, రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 100 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



. గరుడవాహనంపై విహరిస్తున్న చింతలరాయుడు



శ్రీరామానుజాచార్యులు విగ్రహాన్ని ఆలయం వద్దకు తీసుకొచ్చిన దృశ్యం

# నేడు ఉపాధ్యాయుడు కులశేఖర్ రెడ్డి పదవీ విరమణ

## ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (1938 )లో అనేక పదవులకు ఎంపిక ఉపాధ్యాయుడు గా, నాయకుడుగా మంచి గుర్తింపు

అనంతపురం న్యూటౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఉపాధ్యాయుడు,ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (1938) సీనియర్ నేత కె.కులశేఖర్ రెడ్డి బుధవారం పదవీ విరమణ పొందనున్నారు. ఆయనది పెద్ద వడుగూరు మండలం ఏ. తిమ్మాపురం గ్రామం. 1989 డీఎస్సీ లో ఎస్జిటి టీచర్ గా ఎంపికై యల్లనూరు మండలం గొడ్డుమర్రి మండల ప్రాథమిక పాఠశాల లో మొదటిసారి ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత పామిడి మండలంలోని అప్పేచర్ల, వీరన్నపల్లి, పి.కొత్త పల్లి లో పనిచేశారు. ఆ తర్వాత తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా 2009 లో పదోన్నతి పొంది ఖాదర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆ తర్వాత 2017 లో కల్లూరు ఆర్ ఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడ పని చేస్తూ ఈనెల 31వ తేదీ పదవీ విరమణ పొందనున్నారు. ఆయన పని చేస్తున్న పాఠశాలలోనే ఆయనకు బుధవారము పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (1938) ఆధ్వర్యంలో జనవరి 10వ తేదీ భారీగా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కొత్త పాఠశాల నిర్మాణానికి కృషి: ఉపాధ్యాయుడు కులశేఖర్ రెడ్డి ఖాదర్ పేటలో పనిచేస్తు న్న సమయంలో దాత సహకారంతో కొత్త స్కూలును నిర్మించడానికి కృషి చేశారు. ఆ దాత కూడా ఉపాధ్యాయుడు కులశేఖర్ రెడ్డి కోరిక మేరికే స్థలం ను కొనుగోలు చేసి 16 గదులతో స్కూలును కొత్తగా నిర్మించి ఇవ్వడం జరిగిం దని కొనియాడుతూ ప్రశంసించారు. అదేవిధంగా మరొక పాఠశాలలో కూడా విద్యార్థులకు మరుగుదొడ్లు, వంటగది లేకపోవడంతో పాఠశాల పక్కనే ఖాళీగా ఉన్న ఒక వృద్ధ మహిళ స్థలంలో ప్రభుత్వ నిధులు ద్వారానే ఆమెకు ఒక గదిని నిర్మించి, మిగిలిన స్థలంలో పాఠశాలకు అవసర మయ్యే మరుగుదొడ్లు, వంటగది నిర్మించడానికి కృషి చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఉపాధ్యాయ నాయకుడిగా ప్రస్థానం:ఉపాధ్యా యుడు కులశేఖర్ రెడ్డి ఒకవైపు తన వృత్తికి న్యాయం చేస్తూ... మరొ కవైపు ఉపాధ్యాయుల సమస్య లపై పోరాటాలు చేయడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఆయన 1993 లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిలర్ గా, జిల్లా కార్యదర్శి గా కూడా పనిచేయడం జరిగింది. ఆ సమయంలో పలు కారణాల వలన ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రెండుగా చీలింది. అప్పుడు 2015 లో ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (1938) కు అనంతపురం జిల్లా అధ్యక్షుడి గా ఎంపికై 2017 లో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ గా ఎన్నిక కావడం జరిగింది. అలాగే 2018 లో రాష్ట్ర కార్యదర్శిగా, ఆ తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షు డిగా, రాష్ట్ర అదనపు కార్యదర్శి గా పనిచేయడం జరిగింది. ఆ తర్వాత 2021 లో అత్యున్నత మైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి జిల్లా నుండి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం వున్న సంఘానికి మొదటి టీచర్ గా ఎన్నిక కావడం జరిగింది. పదవీ విరమణ తర్వాత కూడా తాను ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయులకు తన సేవలు అందిస్తానని కులశేఖర్ రెడ్డి తెలిపారు.



కులశేఖర్ రెడ్డి

# ఉత్సాహంగా కొనసాగుతున్న జె.సి ఫ్యామిలీ న్యూఇయర్ సంబరాలు

## - ఆకట్టుకున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థినిలు, మహిళల నృత్యాలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని జె.సి పార్కులో జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూఇయర్ వేడుకలు ఉత్సాహంగా కొనసాగు తున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఇంటర్, డిగ్రీ విద్యార్థినిలు, మహిళలు దాదాపు 30 టీములుగా వేదికపై ఆధ్యాత్మిక, సినిమా పాటలకు నృత్యాలు చేశారు. మున్సిపల చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బెంగుళూరు నుండి రప్పించిన వారితో పార్కులోని వేదికను వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ భూమా నాగరాగిణితో పాటు పలు కళాశాలకు చెందిన విద్యార్థినిలు, యువతులు, మహిళలు డ్యాన్స్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని స్టెప్పులు వేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సతీసమేతంగా జె.సి పార్కుకు చేరుకుని నృత్యాలు చేస్తున్న మహిళలను ఉత్సాహపరిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పెద్దవడుగూరు ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.



నృత్యాలు చేస్తున్న దృశ్యాలు



వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి,కుటుంబ సభ్యులు

## - దర్శనం అనంతరం పలువురు ఎమ్మెల్యేలతో కలయిక

అనంతపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రే ఆయన తిరుమల చేరుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం కూడా చేసుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే ఆలయం వెలుపులకి రాగానే పలువురు ఎమ్మెల్యేలు కనిపించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో ఆయన కాసేపు ముచ్చటించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ఉత్తర ద్వార దర్శనం చేసుకో వడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా టీటీడీ ఏర్పాట్లు చేసిందన్నారు. భక్తులు కూడా ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.



కుటుంబ సభ్యులతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి,కుటుంబ సభ్యులు

# ఏఎస్ఎ ఉమెన్ కప్ విజేత సదరన్ స్ట్రైకర్స్

## - రన్నర్స్‌గా నిలిచిన టీం ఏఎస్‌ఏ జట్టు - విజేతలకు కప్‌ను అందించిన దీపిక

అనంతపురం సిటీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా గత ఐదు రోజులుగా జరుగుతున్న ఏఎస్ఎ ఉమెన్ క్రికెట్ కప్ 2025 విజేతగా సదరన్‌స్ట్రైకర్స్ (యుఎస్ఎ) నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. మంగళవారం సదరన్ స్ట్రైకర్ టీం ఏఎస్ఎ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఏఎస్ఎ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 127 పరుగులను సాధించింది. జట్టులో బుడగల నిహా 53 పరుగులు, హర్షియ 49 పరుగులతో అద్భుతంగా రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సదరం స్ట్రైకర్స్ 18 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 129 పరుగులు సాధించి ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది. జట్టులో దీపిక 41 రన్నులు సాధించారు. బహుమతుల ప్రధానోత్సవానికి భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక, భారత మహిళా జట్టు క్రీడా కారిని అనూషలు ముఖ్య అతిథులు హాజరయ్యారు. విన్నర్స్ రన్నర్స్‌లకు కప్పులతోపాటు క్రీడా కారులకు మెడల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక మాట్లాడుతూ.. అనంతపురం వేదికగా మహిళా క్రికెట్ జట్టు రాణిస్తుండటం అభినందనీయమన్నారు. అదే విధంగా అనంతపురంలో అంధుల క్రికెట్ టీంలు ఉన్నాయని ఇప్పుడే తెలిసిందని, అందుల క్రీడాకారుల అభివృద్ధికి వారు భవిష్యత్తులో రాణించేందుకు తోడ్పాటు అందిస్తానన్నారు. అనూష మాట్లాడుతూ.. భారత మహిళా క్రికెట్ జట్టు రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని, జిల్లాలోని ప్రతి క్రీడాకారిణి కష్టపడి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ. టోర్నీ విజయవంతంలో మా టీం ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఈ సందర్భంగా భారత అంధుల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రపంచ కప్‌ను సాధించిన దీపికను ఏడిసిఏ అభినందించి సన్మానించడంతోపాటు రూ.లక్ష చెక్కును అందించారు. కార్యక్రమంలో ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కోశాధికారి మురళీ కృష్ణ, ఆర్డిటి డైరెక్టర్ నాగప్ప, సీనియర్ క్రీడా కారులు చంద్రమోహన్‌రెడ్డి, మచ్చ రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్‌వి ఆపరేషన్స్ మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీలను అందజేస్తున్న దీపిక



దీపికాను సన్మానిస్తున్న ఏడిసిఏ ప్రతినిధులు

# ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లకు రూ.10 లక్షలు వరకు రుణం

## సెర్ప్ స్టేట్ డైరెక్టర్ పద్మావతి - పొట్టేళ్ల పెంపకం, మాంసం ఉత్పత్తులపై అవగాహన

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త

ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే మహిళా సంఘాల సభ్యులకు జిల్లాలో ఉద్యాన హబ్ లో భాగంగా 35 రాయితీతో ఒకటి నుండి 10 లక్షల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని సెర్ప్ స్టేట్ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు, ఆసక్తిపరులకు పొట్టేళ్ల పెంపకం, మాంసము ఉత్పత్తి అనే అంశమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు సెర్ప్ స్టేట్ డైరెక్టర్ పద్మావతి విలేకరులతో మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు తెచ్చుకునే మహిళా సంఘాల సభ్యులకు సీడ్ క్యాపిటల్ కింద 40,000 రూపాయల ఋణాన్ని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 23,000 మంది మహిళా సంఘాల సభ్యులకు సీడ్ క్యాపిటల్ రుణం ఇప్పించడం జరిగిందని వివరించారు. సోమవారం గార్మెంట్స్ పరిశ్రమలో అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళలు పలు విషయాలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. చేనేత మగ్గాల మరమ్మతులకు ఉరవకొండ నుండి ధర్మవరం కు వెళ్లాల్సి వస్తుందని ఉరవకొండలోనే తమకు మగ్గాల మరమ్మత్తులపై శిక్షణ ఇప్పించాలని కోరారని తెలిపారు. అనేకమంది కర్ణాటక రాష్ట్రం బళ్ళారి నుండి జీన్స్ ప్యాంట్ల తయారీకై ముడి సరుకులు తెచ్చుకుని ఇక్కడ ప్యాంట్లను తయారుచేసి తిరిగి బళ్లారికే వెళ్లి వాటిని విక్రయించుకోవాల్సి వస్తోందని ఉరవకొండ ప్రాంతంలో తయారైన జీన్స్ ప్యాంటులను అందరూ కలిసి విక్రయించుకునే సదుపాయాన్ని కల్పించాలని కోరారని వివరించారు. సెర్ప్ మహిళలను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి జీవనోపాదులను మెరుగుపరిచి వారు అభివృద్ధి చెందడంతో పాటు పదిమందికి జీవనోపాధి కల్పించేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. అవగాహన కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ పెద్దన్న, స్థానిక వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సెర్ఫ్ స్టేట్ డైరెక్టర్ పద్మావతి

# విద్యార్థి చరణ్ బావిలో పడి మృతి

## మృతుడు చరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

కొత్తచెరువు డిసెంబర్ 30 ప్రభాతవార్త

కొత్త చెరువు మండలం మీర్జాపురానికి చెందిన ఎస్టీ వర్గానికి చెందిన హనుమంతు కుమారుడు తలమర్ల ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదివే విద్యార్థి చరణ్ (15) సమీపంలోని సోమవారం బహిర్భూమికి వెళ్లి అక్కడే ఉన్న బావిలో పడి మృతి చెందారు. ఈ మరణ వార్త తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి బావిలో పడిన విద్యార్థి చరణ్ మృతదేహాన్ని తక్షణం వెలికి తీయాలని స్థానిక పోలీసులకు ,ప్రభుత్వ అధికారులకు సూచించారు. బావిలో పడిన విద్యార్థి మృతదేహాన్ని తీయడానికి పోలీసులు, ఫైర్ సిబ్బంది గ్రామస్తులు మోటార్ల సహాయంతో చరణ్ మృతదేహాన్ని బయటకి తీశారు. విద్యార్థి చరణ్ అంత్యక్రియలకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. చరణ్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు చదువుకునే విద్యార్థి చరణ్ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తీవ్ర విషాదానికి గురై కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులు సాయమ్మ హనుమంతు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓదార్చారు. తల్లిదండ్రులకు ఆ దేవుడు కడుపుకోత మిగిల్చాడని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 10 వ తరగతి చదివే విద్యార్థి చరణ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర విచార వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి మా జీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ప్రభు త్వపరంగా ఆ కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహా యం అందించేం దుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్ వడ్డెర్ల కార్పొరే షన్ రాష్ట్ర డైరెక్టర్ ఒలిపి శ్రీని వాసులు ,రామకృష్ణ ,తలమర్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సూరి , కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సభ్యుల ను పరామర్శించి మనోధైరం కల్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

# శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న కలెక్టర్...



స్వామివారి పూజలో పాల్గొన్న కలెక్టర్ శ్యాం ప్రసాద్.



కలెక్టర్ కు స్వామివారి చిత్రపటాన్ని బహు కరిస్తున్న ఆలయ అర్చకులు,

నల్లచెరువు, డిసెంబర్ 30,) ప్రభాతవార్త,

మండల పరిధిలోని ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామిని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ప్రసాద్, ఆలయ అర్చకులు కలెక్టర్ కు సగౌరవంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు అర్చకులు దుశ్యాలువాతో సన్మానించి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవి నాయక్, అర్చకులు ఆంజనేయ దాసు, నాగరాజు దాసు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎంపీ బీ.కే పార్థసారథి



తిరుమలలో ఉత్తర ద్వార దర్శనంలో ఎంపీ బి.కే పార్థసారథి

పెనుకొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)

ముక్కోటి/వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామిని హిందూపురం ఎంపీ బి.కే పార్థసారథి ఉత్తరద్వార దర్శనం ద్వారా దర్శించుకున్నారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# ఉత్తరద్వార దర్శనం ద్వారా శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సవిత



శ్రీవారి సేవలో మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ని రాష్ట్ర బీసీసంక్షేమ చేనేత జౌళిశాఖలమంత్రి సవిత కుటుంబసభ్యులతో కలిసి ఉత్తరద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారనీ మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## వైకుంఠ ఏకాదశిన స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శింగనమల ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ టిడిపి సీని యర్ నాయకురాలు బండారు లీలావతితో కలిసి తిరుమలలో కలి యుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండా లని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమిష్టిగా అభివృద్ధి చెందాలని స్వామివారిని హృదయ పూర్వకంగా ప్రార్థించినట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారి దర్శనం కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నానని, ప్రజల ందరి జీవితాల్లో సుభిక్షం, శాంతి, సంవృద్ధి నెలకొనాల ని ఆమె ఆకాంక్షించారు.

# జాతీయ జట్టుకోచ్‌గా రాఘవేంద్ర ఎంపిక

అనంతపురం సిటీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో జరగనున్న వ్రెస్లింగ్ పోటీల్లో పాల్గొన్న జట్టుకు కోచ్‌గా రాఘవేంద్రను నియమించారు. చండీగడ్ యూనివర్సిటీలో జనవరి 5 నుంచి 9 వరకు జాతీయ స్థాయి యూనివర్సిటీల వ్రెస్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. పోటీలలో ఎస్కేయూ జట్టు తరుపున మేకల నవీన్, లవకొండ ప్రశాంత్‌లు పాల్గొననుండగా వీరికి కోచ్‌గా రాఘవేంద్రను నియమిస్తూ ఎస్కేయూ స్పోర్ట్స్ సెక్రెటరీ జస్సీని నియమించారు. ఈ సందర్భంగా కోచ్‌తోపాటు జట్టు సభ్యులను ఆమె అభినందించారు.

# పౌష్ఠికాహార పంపిణీలో నాణ్యతకు తిలోదకాలు

## కర్జూరపు ప్యాకిట్లలో పురుగులు -అంగన్వాడి వ్యవస్థ అస్తవ్యస్తం పట్టించుకోని అధికారులు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 30 ప్రభాతవార్త

పౌష్టకార పంపిణిలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, మండల పరిది లోని ఓబులాపురం అంగన్వాడి కేంద్రం నందు బాల సంజీవిని, బాలమృతం కిట్లుల్లో పురుగులు దర్శనం ఇవ్వటమే అందుకు నిదర్శనమని గ్రామస్తుల వాదన, ప్రభుత్వం అంగ న్వాడి వ్యవస్థ ను బలోపేతం చేయడానికి కృషిచేసుండగా సంబందిత అధికారుల నిర్లక్షకారణంగా లక్ష్యం నీరుకారుతోంది, గర్భనీ లు,బాలింతలు, కిశోరుబాలికలు, చిన్నా రులకు పౌష్ఠికాహారాన్ని అందిస్తు వారి ఎదుగుదలకు తోడ్పటు అందిస్తు దంగా అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పంపిణీచేయు చున్న బాలసంజీవిని కిట్టులోని కర్పూరాల్లో, బాలామృతం కిట్టులోని కోడిగుడ్లలో పురుగులు కనిపించడం దారుణమని గ్రామస్తులు ఆక్షేపిస్తు న్నారు. ఈ ఘటన సోషియల్ మీడియాలో చెక్కార్లు కొట్టడంతో అధికారులు అంతర్గతంగా విచారణతో కాలయాపన చేస్తు నాణ్యత ప్రమాణాలు లోపించిన బాలామృతం,బాల సంజీవిని కిట్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పరిశీలించకుండ నిర్లక్ష్యన్ని ప్రదర్శిస్తు కిట్లను పంపిణీచేస్తున్న అంగన్వాడి కార్యకర్త పై అధికార యంత్రాంగం చర్యలుతీసుకోకపోవటంలో అంతర్యమ ఏమిటో అంతుపట్టుని విధంగా తయారైయింది.బాలమృతం, బాలసం జీవిని కిట్లల్లో నాణ్యత ప్రమాణం పట్టించుకోకుండ ధనార్జనే దేయంగా వ్యవహరి స్తున్న కాంట్రాక్టర్ అంగన్వాడి కార్యకర్త నిర్లక్షం, గర్భనీలు, బాలితంలు కిషోరుబాలికలు ,చిన్నారుల ప్రాణాలకు ముప్పువాటింల్లే ప్రమాదం ఉంది.ఈ విషయమై సిడిపిఓ వివరణ కోరగా సమగ్రవిచారణ చేసి తగు చర్యలు తీసుకుంటా మన్నారు.



పురుగులతో కూడిన కర్జూరపు ప్యాకిట్లు

# రాయలసీమ దీర్ఘకవితలపోటీల ఫలితాలు

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ సాంస్కృతికోద్యమంలో భాగంగా శ్రీ తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారక రాయలసీమ దీర్ఘకవితల పోటీల ఫలితాలను రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి వెలువరించారు. ఈ పోటీలకు 42 మంది కవులు దీర్ఘకవితలు రాగా అందులో ప్రథమ బహుమతి " నాగేటి తడి" రాసిన డా. నాగోలు కృష్ణారెడ్డి, తిరుపతి కి రూ.7000/, ద్వితీయ బహుమతి గావుముద్ద రాసిన గురువేపల్లి నరసింహులు కల్యాణదుర్గం 4000/, తృతీయ బహుమతులుగా "రేషం రైతు" రాసిన యాములపల్లి నరసిరెడ్డి, పెనుకొండ, "శిలసజీవమైతే..." రాసిన భూక్యా గోపినాయక్, చిత్తూరు వారికి కలిపి 4000/ అందచేస్తామని ప్రకటించారు. న్యాయ నిర్ణేతలుగా ప్రకారం ముఖ విమర్శకులు సూర్యసాగర్, డా. అంకే శ్రీనివాస్ లు వ్యవహరించారు. విజేతలను తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, కార్యక్రమ సలహాదారులు తిమ్మాపురం ప్రకాశ్, మెట్టుపల్లె జయదేవ్ రెడ్డిలు అభినందించారు.